క్లుప్తంగా

విద్యా, వైద్యానికి పెద్దపీట

● ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాంభూపాల్‌రెడ్డి

కల్లూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్యా, వైద్యానికి పెద్దపీట వేశారని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబ్‌లను గురువారం శరీన్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన తదితర పథకాలతో విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ట్యాబ్‌లను సద్విని యోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సుదర్శన్ రెడ్డి, జయరాముడు, లక్ష్మీకాంతరెడ్డి, నారాయణరెడ్డి, ఎంతఊలు శ్రీనివాసులు, వనజ కుమారి పాల్గొన్నారు.

ఎంపీలపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

కర్నూలు(సెంట్రల్): పార్లమెంట్ భద్రతపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరిన విపక్ష ఎంపీలను కేంద్రప్రభుత్వం సస్పెండ్ చేయడం దారుణమని ఇండియా ఫోరం నాయకుడు కె.ప్రభాకరరెడ్డి అన్నారు. గురువారం సుందరయ్య భవన్‌లో జరిగిన ఇండియా ఫోరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం పార్లమెంట్ భద్రతను గాలికొదిలిందన్నారు. ప్రశ్నించిన 141 మంది ఎంపీలను సస్పెండ్ చేయడం అప్రజాస్వామికమన్నారు. సస్పెన్షన్ ఎత్తివేయకపోతే పోరాటాలను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు పీఎస్ రాధాకృష్ణ, టి.రాముడు, జి.రామకృష్ణ పాల్గొన్నారు.

వైద్యులను నియమించాలి

కర్నూలు(సెంట్రల్): స్థానిక గడియారం ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్యులు, నర్సులతోపాటు ఇతర పోస్టులను భర్తీ చేయాలని సీపీఎం నగర కార్యవర్గ సభ్యుడు ఎస్ఎండీ షరీఫ్ డిమాండ్ చేశారు. గురువారం సీపీఎం బృందం సభ్యులు ఎస్‌డీ ఖాజా పాషా, మహబూబ్‌బాషా కలిసి ఆయన ఆసుపత్రిని సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. గైనిక్, ఫీమేల్ వైద్యులు లేకపోవడం గుర్తించి వెంటనే పోస్టులను భర్తీ చేయాలని వారు కోరారు.

కొనసాగుతున్న న్యాయవాదుల దీక్షలు

కర్నూలు(లీగల్): ఏపీ భూ యాజమాన్య హక్కు చట్టం 2022ను, జీఓ నెం.512ను రద్దు చేయాలని ధర్నా చౌక్‌లో చేపట్టిన న్యాయవాదుల రిలేనిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. దీక్షలో న్యాయవాదులు లక్ష్మణ్, జాస్మిన్, అనిల్ బాయ్, రాధిక, రూప, లక్ష్మి కూర్చున్నారు. కమ్యూనిస్టు పార్టీ నాయకులు పుల్లారెడ్డి, మహేశ్వరరావు, ప్రజానాట్యమండలి నాయకులు, సీనియర్ న్యాయవాదులు శ్రీధర్, వెంకటస్వామి, రవిగువేరా, తిరుపతయ్య, కృష్ణమూర్తి, ఓంకార్, రవికుమార్, ఆంజనేయులు, షఫల్, శ్రీను, కర్నూలు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగభూషణం నాయుడు, సెక్రటరీ చక్రపాణి దీక్షలకు మద్దతు పలికారు.

కనీస వేతనం ఇవ్వాలి

కర్నూలు(సెంట్రల్): అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ పి.నిర్మల డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె పదో రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా గురువారం శ్రీకృష్ణదేవరాయల సర్కిల్‌లో మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షల ఇవ్వాలని, వేతనంతో కూడిన సెలవులను ఇవ్వాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అలాగే అంగన్‌వాడీలకు మద్దతుగా కార్మిక, కర్షక భవన్‌లో ఐద్వా ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేలు డిమాండ్ చేశారు.

24న ఉచిత వైద్య శిబిరం

కర్నూలు(సెంట్రల్): సుందరయ్య స్ఫూర్తి కేంద్రం ప్రజారోగ్య వేదిక, ఏపీ మెడికల్ అండ్ సేల్స్ యూనియన్‌ల ఆధ్వర్యంలో ఈనెల 24న సుందరయ్యభవన్‌లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు సుందర్య స్ఫూర్తి కేంద్రం చైర్మన్ కె.ప్రభాకరరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్యులు గోపాలం, శివన్నారాయణ, ఎం.నాగభూషణరావు, వినోద్, కె.సంధ్య, జయకృష్ణ హాజరై రోగులకు బీపీ, షుగర్, పక్షవాతం, ఫిట్స్ జబ్బులకు వైద్యం అందించనున్నట్లు చెప్పారు.

వీబీఆర్‌ను పరిశీలించిన సేఫ్టీ రివ్యూ కమిటీ బృందం

వెలుగోడు: వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను సేఫ్టీ రివ్యూ కమిటీ బృందం పరిశీలించింది. కమిటీ చైర్మన్ పాండియాన్ అధ్యక్షతన 20 మందితో కూడిన బృందం సభ్యులు గేట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. డ్యాం రీ హాబిటేషన్ అండ్ ఇంప్రూమెంట్ ప్రొగ్రాంలో భాగంగా అధ్యయనం చేస్తున్నామని, నివేదికను సీడబ్ల్యూసీకి అందజేయనున్నారు. గేట్లకు ఏవైనా రిపేర్లు చేయాల్సి ఉంటే వరల్డ్ బ్యాంకు నిధులతో మరమ్మతులు చేపడుతామని కమిటీ చైర్మన్ పాండ్యా చెప్పారు. బృందంలో రిటైర్డు చీఫ్ ఇంజనీర్ జానకీ రామరాజు, సత్యనారాయణ, వెంకటేష్, పి.రామరాజు ఉన్నారు. వారి వెంట సీఈ కబీర్‌బాషా, ఎస్ఈ వెంకటరమణ, ఈఈ వెంకటేశ్వర్లు శెట్టి,డీఈలు, జేఈలు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా రాయలసీమ యూనివర్సిటీలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న దృశ్యం



కేక్ కట్ చేస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ శిరోమణి మద్దయ్య



కొండారెడ్డిబురుజు వద్ద అన్నదానం



ట్యాబ్స్ అందుకున్న విద్యార్థులతో కార్పొరేటర్ అరుణ, ప్రిన్సిపాల్ లక్ష్మీగుర్రప్ప



పేదలకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేస్తున్న లీగల్ సెల్ నాయకులు

అంబరం .. జగనన్న జన్మదిన సంబరం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన సంబరాలు అంబరాన్నంటాయి. పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు నగరంలో వాడవాడలా వేడుకలు నిర్వహించారు. పలు చోట్ల సేవా కార్యక్రమాలతో జగనన్న మీద ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. బాణా సంచా చాల్చుతూ 'హేపీ బర్త్‌డే జగనన్నా' అంటూ నినదించారు. రంగులు జల్లుకుని ఆనందం పంచుకున్నారు.

కర్నూలు రాజ్‌విహార్: కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ ఆధ్వర్యంలో పెద్దాస్పత్రిలోని గైనిగ్ వార్డులో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. అలాగే కొత్త బస్టాండ్ ఆవరణంలో కర్నూలు-1డిపో వద్ద ఏర్పాటు చేసిన సీఎం పుట్టిన రోజు వేడుకల్లో కర్నూ లు, నంద్యాల జిల్లాల అధ్యక్షులు బీవై రామయ్య, కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కర్నూలు ఎంఎల్ఏ హఫీజ్‌ఖాన్ పాల్గొన్నారు. వైఎస్ఆర్ పీటీడీ ఉద్యోగులు సంఘం నాయకులు శంకర్‌రెడ్డి, నాగన్న, ప్రభుదాస్, శాస్త్రీ తదితరులు హాజరయ్యారు.

● మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ చైర్‌పర్సన్ ఎస్వీ విజయమనోహరి దంపతులు రాజ్‌విహార్ సెంటర్ నుంచి కొండారెడ్డి బురుజు వరకు కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. సీఎం జగన్ చిత్ర పటానికి పాలాభిషేకం, పూలాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలు, స్థానిక ప్రజలకు పంచిపెట్టారు.

● సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు వైఎస్సార్‌సీపీ సేవా దళ్ విభాగంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ సమక్షంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. కార్యక్రమంలో సేవాదళ్ అధ్యక్షుడు కేదార్‌నాథ్, మాజీ మేయర్ బంగి అనంతయ్య, నాయకులు వెంకటేశ్వరమ్మ, ఆదిశేషు, వసంత్‌కుమార్, సుగుణ పాల్గొన్నారు.

● కొండారెడ్డి బురుజు వద్ద పార్టీ మాజీ నగర అధ్యక్షుడు రాజా విష్ణువర్ధన్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ కేక్ కట్ చేశారు. అనంతరం 3 వేల మందికి చికెన్, కలర్ రైస్ పెట్టారు. కార్యక్రమంలో మేయర్ రామయ్య, ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ పాల్గొన్నారు.

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చైర్‌పర్సన్ సీహెచ్ శిరోమణి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ మద్దయ్య కేక్ కట్ చేశారు. పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

● స్థానిక ప్రభుత్వ గిరిజన బాలికల విద్యాలయంలో 21వ వార్డు కార్పొరేటర్ వైజా అరుణ కేక్ కట్ చేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబ్స్‌ను ప్రిన్సిపాల్ లక్ష్మిగుర్రప్పతో కలిసి విద్యార్థినులకు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వైజా బాల చంద్రారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సలోమి పాల్గొన్నారు.

కర్నూలు(లీగల్): వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక షిరిడీ సాయి దేవస్థానం వీధిలోని నిరుపేదలకు, యాచకులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లీగల్ సెల్ అధ్యక్షులు పి.సువర్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి షాషావలి, నగర నాయకులు కరీం, ఈరన్న, గిత్త రమేష్, మదన్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

● బుధవారపేటలోని జాయ్ హోమ్ అనాథాశ్రమంలో వైఎస్ఆర్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాటి పుల్లారెడ్డి, ఆధ్వర్యంలో చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు రాజేష్, సబ్బయ్య, వెంకటేశ్వర్లు, మహేష్ పాల్గొన్నారు.

కర్నూలు(సెంట్రల్): విద్యానగర్ వైఎస్ఆర్ ఆటో యూనియన్ నాయకులు ఖాజా, బాలు ఆధ్వర్యంలో వైఎస్ జగన్ ఫ్లెక్సీని ఏర్పాటు చేసి, కేక్ కట్ చేసి ప్రజలకు పంచి పెట్టారు.

కర్నూలు(అర్బన్): పాతబస్టాండ్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో జగనన్న పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు, నగర మేయర్ బీవై రామయ్య హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం జగన్ కటౌట్‌కు పూలాభిషేకం చేశారు. పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గద్దం రామక్రిష్ణ, గాజుల శ్వేతారెడ్డి, దేవపూజ ధనుంజయ ఆచారి, రాంభీంనాయుడు, బత్తుల లక్ష్మికాంతయ్య, నాగేశ్వరమ్మ రాజశేఖర్, మద్దిలేటి, బేగ్, చంద్రికమ్మ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

కర్నూలు కల్చరల్: రాయలసీమ యూనివర్సిటీలో రాయలసీమ విద్యార్థి యవజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెక్టార్ కృష్ణారెడ్డి, జేఏసీ చైర్మన్ బి.శ్రీరాములు,ఆరెకటిక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కటిక గౌతమ్, వైఎస్ఆర్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బి.నాగరాజు కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు.

కర్నూలు (సిటీ): కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ కర్నూలు నగరంలోని తన స్వగృహంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. కర్నూలు జెడ్పీటీసీ సభ్యుడు ప్రసన్నకుమార్‌తో కలిసి కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు.



రాజ్‌విహార్ సర్కిల్ నుంచి కొండారెడ్డిబురుజు వరకు ర్యాలీ నిర్వహిస్తున్న కేడీసీసీ బ్యాంక్ చైర్‌పర్సన్ విజయమనోహరి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, కార్యకర్తలు



ఆర్టీసీ డిపోలో కేక్ కట్ చేస్తున్న నంద్యాల, కర్నూలు జిల్లాల అధ్యక్షులు బీవై రామయ్య, కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్



సూర్యాలయంలో పూజల్లో పాల్గొన్న మేయర్, ఎమ్మెల్యే, కార్పొరేటర్లు

కర్నూలు కల్చరల్: ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక సూర్యనారాయణ స్వామి ఆలయంలో నగర మేయర్ బీవై రామయ్య, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి సకల దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల్లో కేడీసీసీబీ చైర్‌పర్సన్ ఎస్వీ విజయ మనోహరి, డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షురాలు సిట్రా సత్యనారాయణమ్మ, కార్పొరేటర్లు సంగాల సుదర్శన్‌రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, గాజుల శ్వేతారెడ్డి, వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం నాయకులు దేవపూజ ధనుంజయ ఆచారి పాల్గొన్నారు.

కల్లూరు: మేయర్ క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నంద్యాల, కర్నూలు జిల్లాల అధ్యక్షులు పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కర్నూలు మేయర్ బీవై రామయ్య, కోడుమూరు ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ ఎస్వీ విజయమనోహరి హాజరై కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పేదల అభ్యున్నతికి కృషిచేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 100 ఏళ్లు ఆయురారోగ్యాలతో సుఖంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. డిప్యూటీ మేయర్ రేణుక, కర్నూలు, అన్నమయ్య జిల్లాల జోనల్ ఇన్‌చార్జ్ శ్వేతా రెడ్డి, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షురాలు సత్యనారాయణమ్మ పాల్గొన్నారు.



మేయర్ క్యాంప్ కార్యాలయం వద్ద జగన్ పుట్టిన రోజు వేడుకల సందర్భంగా రంగులు చల్లుకుంటున్న మేయర్ బీవై రామయ్య, ఎమ్మెల్యేలు కాటసాని, సుధాకర్ తదితరులు



బుధవారపేటలోని జాయ్ హోమ్‌లో అనాథ పిల్లలకు పండ్లు పంపిణీ చేస్తున్న లీగల్ సెల్ నాయకులు



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్



పాతబస్టాండ్‌లో మేయర్ బీవై రామయ్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, కార్పొరేటర్ శ్వేతారెడ్డి సంబరాలు



కేక్ కట్‌చేసి ప్రజలకు తినిపిస్తున్న ఖాజా, బాలు

కమనీయం.. తిరుప్పావడ సేవ



వెంకటేశ్వర స్వామి ఆకారంలో తిరుప్పావడం సేవ

కర్నూలు కల్చరల్: ధనుర్మాసాన్ని పురస్కరించుకుని ఓల్డ్‌సిటీలోని లలితా పీఠంలో నిర్వహిస్తున్న ధనుర్మాస పూజల్లో భాగంగా ఐదవ రోజు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల అన్నప్రసాదాలతో వెంకటేశ్వర స్వామి వారిని అలంకరించి తిరుప్పావడ సేవ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. తిరుప్పావై పాశురాలను పారాయణం చేశారు. ధనుర్మాస వ్రతాన్ని ఆచరించారు. ఈనెల 23న నిర్వహించనున్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామివార్ల కల్యాణ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో లలితా పీఠం పీఠాధిపతి మేడా సుబ్రహ్మణ్య స్వామి, లలితా సంఘం అధ్యక్షులు తెల్లాకుల జ్ఞానేశ్వరమ్మ, అన్నమాచార్య సేవా ట్రస్ట్ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలు మహోన్నతం

● శ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామీజీ



విజేతలతో శ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామీజీ, ధార్మిక సంస్థల ప్రతినిధులు

కర్నూలు కల్చరల్: మన దేశ సంస్కృతి, సంప్రదాయాలు మహోన్నతమైనవని అష్టాక్షరీ పీఠం పీఠాధిపతి శ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామీజీ అన్నారు. గురువారం తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక సంకల్ బాగ్‌లోని గీతా ప్రచార ధామంలో భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ పాలంకి రాధారాణి, తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి, బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షులు చంద్రశేఖర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవీ బాధితులకు వస్త్రాలు, పోషకాహారం పంపిణీ



మాట్లాడుతున్న అడిషనల్ డీఎంహెచ్ఓ భాస్కర్

కర్నూలు (హాస్పిటల్): క్రిస్మస్‌ను పురస్కరించుకుని గురువారం స్థానిక బిషప్ హౌస్‌లో డయాసిస్ ఆఫ్ కర్నూలు సొసైటీ ద్వారా ఫాదర్ ఆంథోని చౌరప్ప సహకారంతో జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, నేస్తం జిల్లాస్థాయి పాజిటివ్ నెట్‌వర్క్ సంయుక్తంగా హెచ్ఐవీ చిన్నారులు, పెద్దలకు నూతన వస్త్రాలు, పౌష్టికాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్య ఆరోగ్య అధికారి ఎల్.భాస్కర్, నేస్తం పాజిటివ్ నెట్‌వర్క్ ప్రెసిడెంట్ సుధారాణి, ఏఆర్‌టీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.రాధిక పాల్గొన్నారు.

ఆర్థిక తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలి

● డీఆర్‌డీఏ-వైకేపీ పీడీ సలీమ్‌బాషా వెల్లడి

కర్నూలు(అగ్రికల్చర్): స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రభుత్వ ఆర్థిక తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఏ-వైకేపీ ప్రాజెక్టు డైరెక్టర్ సలీమ్‌బాషా సూచించారు. గురువారం నగర శివారులోని బి.తాండ్రపాడులో ఉన్న శిక్షణా కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా సమాఖ్య సమావేశంలో పీడీ మాట్లాడారు. వైఎస్ఆర్ ఆసరా 4వ విడత నిధులు జనవరి 10వ తేదీన స్వయం సహాయక సంఘాల బ్యాంకు ఖాతాలకు జమ అవుతాయన్నారు. ఆసరా ద్వారా దాదాపు 1.73 లక్షల మంది మహిళలకు లబ్ధి కలుగుతోందని, వీరితో ఈ నెల చివరిలోగా బయోమెట్రిక్ వేయించాలని సూచించారు. అలాగే వైఎస్ఆర్ చేయూత కింద 4వ విడత నిధులను జనవరి చివరిలో ప్రభుత్వం విడుదల చేయనుందన్నారు. సమావేశంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సీతాబాయి, అడిషినల్ పీడీ శ్రీధర్‌రావు, ఫైనాన్స్ డీపీఎం రహిమాన్ పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ధ్యేయం

కల్లూరు: పేదల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, మేయర్ రామయ్య అన్నారు. గురువారం కల్లూరు అర్బన్ చెన్నమ్మ సర్కిల్ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కర్నూలు, అన్నమయ్య జిల్లాల మహిళ విభాగం జోనల్ ఇన్‌చార్జ్ (కార్పొరేటర్) శ్వేతా రెడ్డి రక్తదానం చేశారు. రక్తదాన శిబిరంలో నియోజకవర్గ పరిధిలోని పలువురు యు వకులు జగనన్న మీద అభిమానం చాటుకున్నారు. ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ అందరూ అభివృద్ధి చెందాలనే కులమతాలకు, రాజకీయాలు, వర్గాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. గత టీడీపీ పాలనకు ప్రస్తుత వైఎస్సార్ సీపీ పాలనకు తేడాను గమనించాలన్నారు. టీడీపీ చేస్తున్న అసత్యాలను, ఆరోపణలను తిప్పికొట్టాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రేణుక, పలువురు కార్పొరేటర్లు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరికలు



కర్నూలు (సిటీ): కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలోని టీడీపీకి చెందిన 50 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. గురువారం కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ వారికి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, ఎమ్మెల్యే పనితీరుకు ఆకర్శితులై పార్టీలో చేరుతున్నట్లు నాగరాజు, ఖాజాబీ తెలిపారు. కార్యక్రమంలో కర్నూలు మండల కన్వీనర్ మహబూబ్‌బాషా, జెడ్పీటీసీ ప్రసన్నకుమార్, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వాసు పాల్గొన్నారు.



నవలలను ఆవిష్కరిస్తున్న వీసీ ప్రొఫెసర్ డి.వి.ఆర్. సాయిగోపాల్, తదితరులు

నవలల ఆవిష్కరణ

కర్నూలు కల్చరల్: ప్రముఖ రచయిత ఎస్.డి.వి. అజీజ్ రచించిన టిప్పుసుల్తాన్, బుడ్డా వెంగళరెడ్డి చారిత్రక నవలలను ప్రొఫెసర్ డి.వి.ఆర్. సాయిగోపాల్ గురువారం ఆవిష్కరించారు. స్థానిక ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన నవలల ఆవిష్కరణ కార్యక్రమంలో రవీంద్ర విద్యా సంస్థల అధినేత జి.పుల్లయ్య, కేవీఆర్ కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ డి.పార్వతీదేవి, ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ జె.హేమంత్, అధ్యాపకులు ఎ.వెంకటస్వామి పాల్గొన్నారు.

కబ్జాదారుల నుంచి కాపాడాలి



ధర్నా నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

కర్నూలు(సెంట్రల్): కబ్జాదారుల నుంచి పేదల స్థలాలను కాపాడాలని సీపీఐ జిల్లా సహాయ కా ర్యదర్శులు పి.జగన్నాథం,ఎస్ఎన్ రసూల్ డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణరెడ్డి అధ్యక్షతన కలెక్టరేట్ ఎదుట పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని మెగాసిటీ సమీపంలో 12 ఏళ్ల క్రితం పేదలకు ఇచ్చిన స్థలాలను కొందరు ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నారని,అడ్డుకోవడానికి వెళ్లిన పేదలపై దా డులకు దిగుతున్నారని, అలాంటి వారిపై కేసులు నమోదుచేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

బాలలను పనుల్లో పెట్టుకోవద్దు

కర్నూలు (లీగల్): బాల, బాలికలను పనుల్లో పెట్టుకోవద్దని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీహెచ్ వెంకటనాగ శ్రీనివాసరావు సూచించారు. గురువారం కార్మిక శాఖ అధికారులు, డీసీపీఓ, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, బచ్‌పన్ బచావో జిల్లా కో-ఆర్డినేటర్, ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్, ఎన్‌సీఎల్‌పీ అధికారి, పోలీసు, జ్యువైనల్ సంక్షేమం తదితర శాఖల అధికారులతో కలిసి నగరంలో తనిఖీలు నిర్వహించారు. సి.క్యాంప్ సెంటర్, కొత్తబస్టాండ్, ఆనంద్ థియేటర్ ప్రదేశాలలో ఐదుగురు వీధి బాలలను గుర్తించి కొందరిని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మిగతా వారికి చదువుకోవడానికి సాయం చేశారు.



అధికారులతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీహెచ్ వెంకటనాగ శ్రీనివాసరావు

జీఓ నంబర్ 21 రద్దు చేయాలి

కర్నూలు(సెంట్రల్): ఆటో కార్మికులకు శాపంగా మారిన జీఓ నంబర్ 21ను రద్దు చేయాలని ఏపీ ఆటో ట్రాలీ అండ్ డ్రైవర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మహమూద్ డిమాండ్ చేశారు. గురువారం జొహరపురం ఇందిరమ్మ కాలనీలో నూత న ఆటో స్టాండ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఓ నంబర్ 21తో పోలీసులు, ఆర్‌టీఏ అధికారులు అనవసరంగా చలానాలు వసూలు చేసి ఆటో డ్రైవర్లను లూటీ చేస్తున్నారన్నారు. నాయకులు అబ్దుల్ దేశాయ్, ఎం.విజయరామాంజనేయులు పాల్గొన్నారు.



ఆటో స్టాండ్‌ను ఆవిష్కరిస్తున్న ఆటో యూనియన్ నాయకులు

క్రైస్తవుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

కర్నూలు (అర్బన్): క్రైస్తవుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హాలులో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'క్రిస్మస్ హై-టీ' కార్యక్రమంలో ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, నగర డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, పలువురు పాస్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ క్రిస్టియన్లకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాస్టర్లకు రూ.5 వేల గౌరవ వేతనం అందజేయడంతో పాటు క్రైస్తవుల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్, బీసీ విభాగం నాయకుడు దేవపూజ ధనుంజయ ఆచారి, డీఎస్పీ మహబూబ్ బాషా, ప్రధాన మంత్రి 15 పాయింట్స్ సభ్యులు రేవా, సీహెచ్ రవిబాబు, షేక్ యాకుబ్ బాషా, సయ్యద్, మహమ్మద్ పీరా, సీహెచ్ మద్దయ్య, ఎద్దుల జోసేఫ్, రాజ్‌కుమార్, సుచరిత పాల్గొన్నారు.



పాస్టర్లతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్

కర్నూలు (టౌన్): స్థానిక రాయల్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్‌కు దేవుని దీవెనలు ఎల్లవేళలా ఉండాలని పాస్టర్లు ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో సీనియర్ సంఘ కాపరులు, పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ దేవసహాయం, సీసీ చర్చి పాస్టర్ అనిల్, ఆర్ఆర్‌డీ సజీవరాజు తదితరులు పాల్గొన్నారు.